క్లుప్తంగా

ధరలు తగ్గించాలి



నిరసన ప్రదర్శనలో ఐద్వా నాయకులు

కొణిజర్ల: ప్రజలను బెంబేలెత్తిస్తున్న నిత్యావసర వస్తువుల ధరలను ప్రభుత్వం తక్షణమే తగ్గించాలని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు మేరుగు రమణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని చిన్నగోపతిలో ఐద్వా ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల ధరల పెంపుదలపై వినూత్న నిరసన ప్రదర్శన చేశారు. సందర్భంగా రమణ మాట్లాడుతూ.. గ్యాస్, పప్పులు, కూరగాయలు, పచ్చి మిర్చి వంటి కూరగాయాల ధరలు విపరీతంగా పెరిగి పోయాయన్నారు. నిత్యావసర వస్తువుల ధరల పెంపుదలపై మహిళలను ఐక్యం చేసి పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్లు కొచ్చెర్ల కుమారి, కురెల్లి సరోజ, పుష్ప, రత్తమ్మ, సామ్రాజ్యం, రాణి, లచ్చమ్మ, అమర్తమ్మ, మరియ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యే వెంకటవీరయ్యకు వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ సిబ్బంది

పెనుబల్లి: తమ సమస్యలను పరిష్కరించాలని సత్తుపల్లి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని జీపీ కార్మికులు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యకు సోమవారం వినతిపత్రం అందించారు. పంచాయతీ సిబ్బంది సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఐదు మండలాల్లో పనిచేస్తున్న పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపిక



సాత్విక్ అభినందిస్తున్న పీఈటీ, మున్సిపల్ చైర్మన్

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లికి చెందిన ఆరో తరగతి విద్యార్థి రెడ్డి సాత్విక్ సబ్ జూనియర్స్ విభాగంలో రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపికయ్యాడు. కొత్తగూడెంలో సోమవారం నిర్వహించిన ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాల స్థాయి ఎంపిక పోటీల్లో వంద మీటర్లు ఫ్రీ స్టైల్, 50 మీటర్లు బ్యాక్ స్ట్రోక్ విభాగాల్లో విజేతగా నిలిచి ఈనెల 23, 24వ తేదీల్లో సికింద్రాబాద్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈమేరకు సాత్విక్‌తో పాటు ఆయన తండ్రి, సింగరేణి ఉద్యోగి గౌతమ్‌ను సింగరేణి పీఈటీ ఎస్.వెంకటాచారి, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్‌తో పాటు పసుపులేటి నాగేశ్వరరావు, అవినాష్ అభినందించారు.

నేడు బాధ్యతలు స్వీకరణ

మధిర: ఖమ్మంలోని టీడీపీ కార్యాలయంలో నూతన ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ కార్యవర్గ ప్రమాణ స్వీకారం మంగళవారం జరగనుండగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆ పార్టీ మధిర పట్టణ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం టీడీపీ అధ్యక్షుడిగా డాక్టర్ వాసిరెడ్డి రామనాథంతో పాటు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేస్తుందని, అనంతరం సర్వసభ్య సమావేశం జరుగుతుందన్నారు. కార్యక్రమాలకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ ముదిరాజ్ హాజరవుతారని తెలిపారు.

కల్లూరు స్టేడియంలో విద్యార్థుల సందడి

కల్లూరురూరల్: కల్లూరులో 3.50కోట్లతో నిర్మించిన గ్రీన్‌ఫీల్డ్ స్టేడియంలో సోమవారం విద్యార్థులు సందడి చేశారు. తల్లాడ మండలంలోని డాన్ బాస్కో ఉన్నత పాఠశాల విద్యార్థులు స్టేడియంలో ఏర్పాటు చేసిన పలు విభాగాలను పరిశీలించారు. అవుట్‌డోర్ జిమ్, ఇండోర్ ఫెసిలిటీస్, షటిల్‌కోర్టు, బ్యాడ్ మెంటన్ కోర్టు తదితర వాటిని చూసి విద్యార్థుల ఆనందానికి అవధులు లేవు. ఈ సందర్భంగా విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అభివృద్ధి శాఖ అధికారి ఎం.పరంధామరెడ్డి, డాన్ బాస్కో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కేసు నమోదు

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లికి చెందిన ఓ యువతిని అదే గ్రామానికి చెందిన కొండమాల చిరంజీవి లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. దీంతో ఆమె సత్తుపల్లి స్టేషన్‌లో చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు సోమవారం రాత్రి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సూచికలు కరువై.. ప్రమాదానికి చేరువై..!

ప్రమాదకరంగా మూలమలుపులు

- ప్రధాన రహదారులపై కానరాని హెచ్చరిక బోర్డులు
- భయాందోళనలో వాహనచోదకులు
- పట్టించుకోని అధికారులు



చిరుమర్రి వద్ద ఎదురెదురుగా ఢీకొని ధ్వంసం అయిన ద్విచక్రవాహనాలు (ఫైల్)



అయ్యగారపల్లి - గంధసిరి రోడ్డులో ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు

గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల్లోని ప్రమాదకర మలుపులు, వంతెనలు వద్ద సూచిక బోర్డులు లేకపోవటంతో నిత్యం ఏదో ఒక చోట ప్రమాదాలు చోటు చేసుకుని ప్రాణాలు పోతున్నా సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు. సూచికలు లేక రాత్రిళ్లు వేగంగా వచ్చే వాహన చోదకులకు మలుపులు కనిపించక ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికే ఆయా గ్రామాల్లో వీటి కారణంగా పలువురు ప్రాణాలు కోల్పోగా మరికొంత మంది గాయాలపాలైన ఘటనలు ఉన్నాయి.

ముదిగొండ: మండలంలోని పలు రోడ్ల మూలమలుపులు ప్రమాదకరంగా తయారయ్యాయి. ఏక్షణంలో ఏమి జరుగుతుందోనన్న భయం వెంటాడుతోంది. ప్రస్తుతం ఇక్కడ నేషనల్ హైవే పనులు జరుగుతున్నాయి. ఈ ప్రాంతంలో అధికారులు సూచికబోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. మండలంలోని ఇటు కోదాడ, అటు ఖమ్మం వెళ్లే ప్రధాన రహదారులు మలుపులు ప్రమాదకరంగా తయారయ్యాయి. అధికారులు సూచిక బోర్డులు ఏర్పాటు చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లు చూస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కానరాని హెచ్చరికబోర్డులు..

- ముదిగొండ నుంచి వలభి వరకు అనేక మలుపులు ఉండడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. కానీ ఒక్క సూచిక బోర్డు కూడా కనిపించటం లేదు.
- వల్లభి రోడ్డులో కిలోమీటరుకో మూలమలుపు ఉంది. పలుమార్లు ప్రమాదాలు జరిగిన సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవటం లేదు. అంతే కాకుండా రహదారుల వెంట ముళ్ల పొదలు చిట్టడవిని తలపించే విధంగా ఉన్నాయి. వాటి పక్కనే వ్యవసాయ బావులు ప్రమాదకరంగా ఉన్నాయి.
- మండలంలో ఇటు ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖలకు సంబంధించిన రహదారులు ప్రమాదకరంగా ఉన్నా సూచికలు మాత్రం ఏర్పాటు చేయటం లేదనే విమర్శలు వెల్లువెత్తున్నాయి.

వాహనదారుల అవస్థలు..

గ్రామాల్లోని రోడ్లపై వాహనదారులు ప్రయాణ సమయంలో అవస్థలు పడుతున్నారు. మండలంలో రహదారులు వీలుగా ఉండటంతో వాహనచోదకులు వేగాన్ని పెంచుతున్నారు. గుంతలు, మూలమలుపుల విషయాన్ని గ్రహించకుండా రాకపోకలు సాగిస్తుండటంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో పాటు నేషనల్‌హైవే పనులు జరుగుతున్న నేపథ్యంలో రోడ్లపై టిప్పర్లు మట్టి రవాణా చేస్తున్నాయి. గుంతలు పడి ఉండడంతో పలువురు వాహనదారులు క్షతగాత్రులు అవుతున్నారు. ముదిగొండ, సువర్ణాపురం, చిరుమర్రి, న్యూలక్ష్మీపురం, వనంవారికిష్టాపురం, అమ్మపేట, కమలాపురం, అయ్యగారిపల్లి, బాణాపురం, వల్లబి, మల్లారం తదితర గ్రామాల్లో మలుపులు ఎక్కువగా ఉన్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడు పోలీస్, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ శాఖల అధికారులు హడావుడి చేసి చేతులు దులుపుకుంటారు. మళ్లీ ఆ ప్రమాదం జరిగిన ప్రాంతంలో ఏ అధికారి కూడా కనిపించరు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఇబ్బంది పడుతున్నాం..



మూలమలుపుల వద్ద అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆ రహదారుల వద్దకు వెళ్లగానే, భయంగా ఉంటుంది. సూచిక బోర్డులు లేక ఇప్పటికే చాలా మంది ప్రమాదాల బారిన పడ్డారు. రోడ్లు గుంతలు పడి ధ్వంసం అయినా అధికారులు పట్టించుకోవటం లేదు. వాహన చోదకులు ఇబ్బందులను తొలిగించాలి.

– కనపర్తి మోహన్‌రావు, సువర్ణాపురం

అధికారులు స్పందించాలి..



యడవల్లి, కట్టకూరు, మాదాపురంల నుంచి మట్టితో టిప్పర్లు తిరుగుతున్నాయి. ఈ క్రమంలో రోడ్లపై గుంటలు పడటంతో వాహనదారులు ఆ గుంటల్లో పడి ప్రమాదాలపాలవుతున్నారు. కనీసం గ్రామాల్లో మూలమలుపుల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు కూడా అమర్చడం లేదు.

– జూలకంటి సంజీవరెడ్డి, వాహనదారుడు, మేడేపల్లి

రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే



తల్లాడ: రాస్తారోకోలో పాల్గొన్న మట్టా దయానంద్, రాగమయి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు



సత్తుపల్లి: మాట్లాడుతున్న కొండూరు సుధాకర్

వైరా: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధిస్తుందని డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ అన్నారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో నూతనంగా నిర్మించిన కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు, కార్మికులు, నిరుద్యోగులు, మహిళలకు వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు రాబోవు కాంగ్రెస్ ప్రభుత్వంలో అందజేసే సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో వైరా నియోజకవర్గ నాయకుడు రాందాస్ నాయక్, నాయకులు సీతారాములు, వెంకటనర్సిరెడ్డి, అశోక్, హరినాథ్, గంగారావు, నగేష్, శ్రీను, కొండలు, రాము, రవి, వెంకటి, అప్పారావు, కృష్ణారావు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం..

సత్తుపల్లి: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా పార్టీని బలోపేతం చేసేందుకు శ్రేణులు సైనికుల్లా పని చేయాలని కాంగ్రెస్ నాయకుడు కొండూరు సుధాకర్ అన్నారు. సత్తుపల్లి ఎంఆర్ గార్డెన్స్‌లో సోమవారం వార్డుల వారీగా నాయకులతో సమీక్ష నిర్వహించారు. అందరు కాంగ్రెస్ పార్టీ విజయం కోసం పనిచేయాలని కోరారు. అనంతరం తుంబూరులో కూసంపూడి మాధవరావు, కర్లపూడి రామారావు, మన్నేని రాంబాబులను పరామర్శించారు. గుడిపాడులో ధర్మరాజు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సమావేశంలో సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, ఉడతనేని అప్పారావు, మల్లిరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మందపాటి రవీందర్‌రెడ్డి, బి.వినయ్‌బాబు, నాగళ్ల ప్రసాద్, చిల్లగుళ్ల వెంకటేశ్వరరావు, మొండెద్దు కృష్ణారెడ్డి, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

రాక్షస పాలనను అంతమొందించాలి..

తల్లాడ: రాష్ట్రంలో బీఆర్‌ఎస్ రాక్షస పాలనను అంతమొందించాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ అన్నారు. సోమవారం ఆయన ఆధ్వర్యంలో తల్లాడలోని రింగ్ రోడ్డు సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు. తొలుత పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల నాగిరెడ్డి ఇంటి వద్ద నుంచి ప్రదర్శన ప్రారంభమై తల్లాడ ప్రధాన రహదారుల్లో సుమారు గంటపాటు ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా మట్టా దయానంద్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలను నేటికి అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. పేదవాడికి నేటికీ కూడా ఒక్క ఇల్లుకూడా ఇవ్వలేదన్నారు. తొమ్మిదేళ్లగా సాగిస్తున్న అవినీతి పాలనను అంతమొందించేందుకు ప్రజలు ఈ సారి సిద్ధంగా ఉన్నారన్నారు. ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కాపా సుధాకర్, కృష్ణయ్య, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, నాగిరెడ్డి, రామారావు, రామారావు, కిరణ్, క్రిష్ణమూర్తి, వెంకటేశ్వరరావు, రవి, జోసఫ్, రామక్రిష్ణ, శ్రీనివాసరెడ్డి, రమేష్, రోశయ్య పాల్గొన్నారు.

పోడు సాగుదారులకు పట్టాలివ్వాలి



తీగలబంజరలో మాట్లాడుతున్న షేక్ ఖాసీం

కొణిజర్ల: ప్రభుత్వం ఇప్పటికైనా పోడు సాగుదారులందరికీ పట్టాలు ఇవ్వాలని సీపీఐ ఎంఎల్ ఎన్డీ, ఏఐకేఎంఎస్ నాయకుడు షేక్.లాల్‌మియా అన్నారు. సోమవారం మండలంలోని తీగలబంజరలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో 11 లక్షల ఎకరాలకు పట్టాలు ఇస్తామని చెప్పి ఇప్పుడు కేవలం 4 లక్షల ఎకరాలకు మాత్రమే పట్టాలు ఇచ్చారన్నారు. పోడు సాగుదారుల పై పెట్టిన కేసులు ఎత్తి వేస్తామని చెప్పి ఇప్పటి వరకు ఎటూ తేల్చలేదన్నారు. ప్రభుత్వం అధికారులు మరోసారి సర్వే చేయించి పోడు సాగుదారులకు పట్టాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా పోడు సాగుదారులందరికీ పట్టాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పఠాన్ ఖాసీం ఖాన్, బాషా, ఉపేందర్, దస్రు, ఉమారాణి, ఉపేందర్ పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్ల సంఘం నూతన కమిటీ ఎన్నిక



వైరాలో సమావేశమైన ఫొటో గ్రాఫర్లు

వైరా: వైరా మండల ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌కే హుస్సేన్ హాజరై ప్రసంగించారు. మారుతున్న కాల పరిస్థితులకు అనుగుణంగా ఫొటోగ్రాఫర్లు వృత్తి నైపుణ్యతను పెంచుకోవాలన్నారు. గుర్తింపు కలిగిన ఫొటో గ్రాఫర్లకు సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. అనంతరం నూతన కమిటీని ప్రకటించారు. మండల అధ్యక్షుడిగా నాగేశ్వరరావు (బుష్ స్టూడియో), ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసరావు, సభ్యుడిగా ఏపూరి రాజారావును ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎక్కిరాల శ్రీనివాసరావు, కోశాధికారి రామకృష్ణలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు దేవర నాగరాజు, ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, ట్రెజరర్ శ్రీనివాసరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకట్, ముత్యాల నాగేశ్వరరావు, భూక్యా శ్రీనివాసరావు, బాణాల జనార్ధన్, విజయ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఫొటో, వీడియోగ్రాఫర్లకు భరోసా పథకం

తల్లాడ: ఫొటో అండ్ వీడియో గ్రాఫర్లకు భరోసా పథకం ఫొటో గ్రాఫర్ల అసోషియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం తల్లాడ మండల అధ్యక్షుడు ప్రశాంత్‌చెర్రీ అన్నారు. తల్లాడ మండలం నూతనకల్ రైతు వేదికలో సోమవారం జరిగిన ఫొటో అండ్ వీడియో గ్రాఫర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఫొటో గ్రాఫర్ రూ.10 చెల్లిస్తే చనిపోయిన వారికి రూ.1.50 లక్షల చెక్కును ఫొటో గ్రాఫర్ల అసోషియేషన్ రాష్ట్ర కమిటీ నుంచి మంజూరవుతాయన్నారు. ఈ అవకాశాన్ని ఫొటో గ్రాఫర్లు వినియోగించుకోవాలన్నారు. సమావేశంలో ఫొటో గ్రాఫర్లు కరుణాకర్‌రెడ్డి, నారాయణరావు, ఎస్‌కె.ఆసీఫ్, మదీనా, బాషా, రామశేషిరెడ్డి, నరేష్, ప్రసాద్, సురేష్, నరసింహారావు, ఉదయ్‌కిరణ్, చిన్న కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఇసుక లారీ పట్టివేత

ముదిగొండ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మల్కాపురం నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇసుక లారీని న్యూలక్ష్మీపురం వద్ద సోమవారం పట్టుకున్నట్లు తహసీల్దార్ శిరీష తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నారని సమాచారంతో దాడులు నిర్వహించి ఇసుక లారీని పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించామని ఆయన తెలిపారు.

డ్రెయినేజీ నిర్మాణ పనులు పరిశీలన



డ్రెయినేజీ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ మహేష్

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి పట్టణంలోని రాజీవ్ కాలనీలో రూ.30 లక్షలతో నిర్మిస్తున్న సైడ్ డ్రెయినేజీ పనులను సోమవారం మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ పరిశీలించారు. పనుల్లో జాప్యం జరగకుండా, నాణ్యతగా ఉండే విధంగా వార్డు కౌన్సిలర్లు, వార్డు బాధ్యులు చూసుకోవాలన్నారు. అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.సుజాత, ఏఈ సురేష్, వార్డు కౌన్సిలర్ అనీఫా, అబ్దుల్లా, సురేష్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆదరణ సేవా ఫౌండేషన్‌కు వితరణ



వితరణ అందజేస్తున్న రాకేష్

బోనకల్: ఆదరణ సేవా ఫౌండేషన్‌కు గోవిందాపురం గ్రామానికి చెందిన భాగం సేవా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు భాగం రాకేష్ రూ.10 వేలను సోమవారం అందజేశారు. మధిరలో గల ఆదరణ సేవా ఫౌండేషన్‌లో వృద్ధులకు షెడ్ సరిపోక ఇబ్బంది పడుతున్న తరుణంలో అదనపు షెడ్ నిర్మాణానికి ఈ నగదును అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కృష్ణమూర్తి, పాపారావు, నాగేశ్వరావు, ఫకీర్‌సాహెబ్ పాల్గొన్నారు.

గొల్లపూడి వృద్ధాశ్రమంలో అన్నదానం

వైరారూరల్: మండలంలోని గొల్లపూడి వృద్ధాశ్రమంలో సోమవారం చెరుకూరి చిన్న పెద్దయ్య, సుగుణమ్మల జ్ఞాపకార్థం ఆమె కుమార్తె కాపావీరభద్రరావు, వరలక్ష్మి దంపతులు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. చింతలపూడి వెంకటేశ్వరరావు, చింతోజు నాగేశ్వరరావు, పెనుగొండ ఉపేందర్, వజినేపల్లి చక్రవర్తి, వృద్ధాశ్రమ నిర్వాహకులు నర్సింహారావు పాల్గొన్నారు.

పాడైపోయిన చెరువు తూము షట్టర్



పాడైపోయిన చెరువు తూమును చూపిస్తున్న ఆయకట్టు రైతులు

కారేపల్లి: మండలంలోని గాంధీనగర్ (కోమట్లగూడెం) గ్రామపంచాయతీ పరిధి భూపతిరాయుని చెరువు అలుగు తూము ఐరన్ షట్టర్ గత రెండు సంవత్సరాలుగా తుప్పు పట్టి పాడైపోయింది. ఈవిషయమై పలుమార్లు అధికారులకు తెలిపినా పట్టించుకున్న పాపాన పోలేదు. దీంతో ఆ ఆయకట్టు రైతుల సాగుకు నీరందరక పంటను నష్టపోవాల్సి వస్తుందని రైతులు కోడెం సత్యం, ఈసాల నాగేశ్వరరావు, పెనక వెంకన్న, కోలా శేఖర్, గోవర్ధన్‌గిరి ధశరథ్‌లు ఆవేదన చెందుతున్నారు. అధికారులు స్పందించి ఇకనైనా ఐరన్ షట్టర్‌ను మరమ్మతులు చేయించి ఆదుకోవాలని కోరుతున్నారు.

ఐఐటీ ర్యాంక్ సాధించి విద్యార్థులకు సత్కారం



విద్యార్థులను సత్కరిస్తున్న దళిత సంఘం నాయకులు

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి పట్టణానికి చెందిన మహతి, గెహానిచెల్వి ఇద్దరు విద్యార్థులు రిజర్వేషన్‌లో 31, 57 ర్యాంకులు సాధించి ఐఐటీ బాంబేలో సీటు సాధించారు. వీరిని దళిత ఐక్యవేదిక నాయకులు సోమవారం బొకేలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. లలిత, మల్లికార్జున్‌రావు, వెంకటేశ్వరరావు, సుదర్శన్‌రావు, డేవిడ్, రత్తయ్య, నర్సింహారావు,నాగేశ్వరరావు,రామారావు ఉన్నారు.

కష్టపడే వారికే వైరా టికెట్

ఏన్కూరు: బీఆర్‌ఎస్ టికెట్ కష్టపడే వారికి దక్కుతుందని జెడ్పీటీసీ బాదావత్ బుజ్జీ అన్నారు. సోమవారం మండలంలోని మదన్‌లాల్ క్యాంప్ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. మదన్‌లాల్‌ను ఎమ్మెల్యేగా గెలిపించి సీఎం కేసీఆర్‌కు బహుమతిగా ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు వాసిరెడ్డి వెంకటేశ్వరావు, వెంకన్న, సొసైటీ డైరెక్టర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆకలి తీరుస్తున్న లయన్స్‌క్లబ్ ‘ఫ్రీ మీల్స్ ఆన్ వీల్స్’



అల్పాహారం పంపిణీ చేస్తున్న లయన్స్‌క్లబ్ బాధ్యులు

సత్తుపల్లిటౌన్: ఆకలితో ఉన్నవారి కడుపు నింపేందుకు సత్తుపల్లి లయన్స్‌క్లబ్ ఫ్రీ మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని చేపట్టింది. ప్రతిరోజు బస్టాండ్ సెంటర్, ప్రభుత్వాస్పత్రుల వద్ద రోగులు, అభాగ్యులు, అనార్థులకు ఆహారం అందిస్తున్నారు. గత 17 రోజులుగా లయన్స్ సభ్యులు, దాతల సహకారంతో రోజు 150 మందికి ఆహారం అందిస్తున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దొడ్డా కృష్ణయ్య, పెనుగొండ రమేష్ తెలిపారు. సోమవారం జరిగిన ఈ అన్నదాన కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ బాధ్యులు శ్రీనివాసరావు, కృష్ణారావు, సోమిరెడ్డి, గోపాలరావు, సత్యనారాయణ, మురళీ, రమా, జయ, శిరీష, పద్మిని, మురళీరెడ్డి, జాశ్రిత పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



రోగులకు పరీక్షలు చేస్తున్న హైదరాబాద్ యశోద ఆస్పత్రి వైద్యులు

చింతకాని: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు మంకెన రమేష్ తెలిపారు. మండలంలోని నేరడ గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి ట్రస్ట్, గ్రామయూత్ ఆధ్వర్యంలో హైదరాబాద్ యశోద ఆస్పత్రి వైద్యులచే సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య సేవలను అందించిన యశోద ఆస్పత్రి వైద్యులను అభినందించారు. ఈ శిబిరంలో సుమారు 200 మంది రోగులకు వైద్యసేవలు అందించి ఉచితంగా మందులు అందించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు కిలారు ప్రకాశ్‌రావు, ఆలస్యం రాములు, సున్నా శ్రీను, మేడ నర్సయ్య, వంకాయలపాటి నర్సయ్య, కోట బుచ్చాలు, ట్రస్ట్ సభ్యులు కృష్ణప్రసాద్, శంకర్‌రావు, హరికృష్ణ, ఉపేంద్ర, సాయి, హైదరాబాద్ యశోద ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

జీపీ వర్కర్ల సమస్యలపై రాస్తారోకో



కారేపల్లి క్రాస్‌రోడ్డులో రాస్తారోకో చేస్తున్న జీపీ కార్మికులు



మధిర: ఆందోళన చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు

మధిర/ కారేపల్లి/ ముదిగొండ/ ఏన్కూరు: జీపీ వర్కర్ల సమస్యపై ప్రతిపక్షపార్టీలతో పాటుగా జీపీ కార్మికులు ప్రధాన రహదారులపై సోమవారం రాస్తారోకో నిర్వహించారు. మధిరలోని స్థానిక మండల పరిషత్ కార్యలయం వరకు ర్యాలీ నిర్వహించి ఆందోళన చేపట్టారు. కారేపల్లి క్రాస్‌రోడ్డులో ఖమ్మం – ఇల్లందు, ముదిగొండలోని ఖమ్మం – కోదాడ, ఏన్కూరులోని ప్రధానరహదారులపై రాస్తారోకో నిర్వహించారు. గత 12 రోజులుగా చేస్తున్న జీపీ వర్కర్ల సమ్మెకు సీపీఎం, సీపీఐ, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు జీపీ కార్మికులకు మద్దతుగా నిలిచి ఆందోళనకు దిగాయి. మధిరలోని ర్యాలీలో జేఏసీ రాష్ట్ర గ్రామపంచాయతీ కమిటీ చైర్మన్ పాలడుగు భాస్కర్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి తోట రామాంజనేయులు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్, ఐఎఫ్‌టీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌లు పాల్గొని సంఘీభావం తెలిపారు. కారేపల్లి, కామేపల్లి మండలాల సంయుక్తంగా చేస్తున్న సమ్మెకు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, ఏన్కూరులో సీపీఎం జిల్లా నాయకుడు భూక్యా వీరభద్రం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రభుత్వం మొద్దు నిద్రవీడాలని, జీపీ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను తక్షణమే తీర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జీపీ వర్కర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలన్నారు. రాస్తారోకో సందర్భంగా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు, దుగ్గి కృష్ణ, నరేందర్, వజ్జా రామారావు, బాబు, రామస్వామి, నర్సయ్య, అశోక్, ప్రకాశ్, జానకి, రాకేష్, విజయాబాయి, పగడాల మంజుల, చంద్రప్రకాశ్, ఇమ్మడి తిరుపతిరావు, మల్లేల నాగేశ్వరరావు, తురక నారాయణ, కల్తి రాంప్రసాద్‌లు, జీపీ కార్మికులు జాలా రామయ్య, ఇరుకు వెంకటేశ్వర్లు, రమేష్, జిడుగు నాగేశ్వరరావు, దాసు, వీరస్వామి, ఏర్పుల రాములు, బానోత్ బాలాజీ, వేముల కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కార్మికుల సమ్మె..



కల్లూరు: వంటావార్పు చేస్తూ నిరసన తెలుపులుతున్న జీపీ కార్మికులు

కల్లూరు/తల్లాడ/బోనకల్: సమస్యల పరిష్కారం కోసం పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె సోమవారం 11వ రోజుకు చేరుకుంది. కల్లూరులో జీపీ కార్మికులు వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. దీనికి రూ.5 వేలు కాంగ్రెస్ నాయకుడు కొండూరు సుధాకర్ సాయమందించారు. అదే విధంగా తల్లాడలో జరుగుతున్న సమ్మెకు లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు దశరథ్ నాయక్ సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. అదే విదంగా బోనకల్‌లో జీపీ కార్మికులు బిక్షాటన చేశారు. వీరికి మండల కాంగ్రెస్ పార్టీ రూ.5వేలు అందించింది. ఈ కార్యక్రమాలల్లో పంచాయితీ వర్కర్స్ యూనియన్ నాయకులు రాజశేఖర్, కృష్ణ, వజీర్‌మియా, సుధాకర్, శ్రీను, గోపికృష్ణ, లక్ష్మి, సీతమ్మ, కృష్ణవేణి, వెంకటమ్మ, యశోధ, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వరరావు, కిరణ్‌కుమార్, శ్రీను, లక్ష్మణరావు, రాజు, నాగరాజు, శంకర్‌రెడ్డి, శ్రీకాంత్, రమేష్ నాయక్, కుమార్ నాయక్, భాస్కర్, హరి, కృష్ణారెడ్డి, డి.వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, పీసీసీ సభ్యుడు కిషోర్, డీసీసీ కార్యదర్శి నాగేశ్వరరావు, జెడ్పీటీసీ సుధీర్‌బాబు, భద్రూనాయక్ తదదితరులు పాల్గొన్నారు.